కేసీఆర్ హయాంలో పండుగలకు ప్రాధాన్యం

● బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

నేరడిగొండ, నవంబర్ 1 : మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ వ్యవస్థాపకుడు కేసీఆర్ హయాంలో అన్ని పండుగలకు ప్రత్యేక ప్రాధాన్యత ఉండేదని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. గురువారం లఖంపూర్ గ్రామంలో నిర్వహించిన దండారీ ఉత్సవాలకు ఆయన హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆడబిడ్డలకు పండుగైనటువంటి బతుకమ్మ వంటి పండుగలను విస్మరించిందన్నారు. ఈ ప్రాంత ప్రజల మనోభావాలకు భంగం వాటిల్లకుండా పండుగలను కొనసాగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని గిరిజన గూడేల్లో దండారీ సంబురాలు ఘనంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. గిరిజనులకు దండారీ ఉత్సవాలను పరిచయం చేసిన కనకరాజు మన మధ్య లేకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. అనంతరం మండలంలోని వివిధ గూడేలకు దండారీ ఉత్సవాలకు ప్రభుత్వం మంజూరు చేసిన 11 చెక్కులను అందజేశారు. ఎమ్మెల్యేకు గిరిజన గూడేల్లో గుస్సాడీలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కుమ్రం జంగు, బీఆర్ఎస్ మండల కన్వీనర్ అల్లూరి శివారెడ్డి, మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, రాయిసెంటర్ సార్‌మేడి సోనేరావ్, నాయకులు గులాబ్‌సింగ్, శ్రీనివాస్‌రెడ్డి, అంబేకర్ పండరి, రాథోడ్ సురేందర్, నారాయణ, మాజీ సర్పంచ్‌లు, వివిధ గ్రామాల ఆదివాసీలు పాల్గొన్నారు.

నేరడిగొండ: దండారీ చెక్కులు అందజేస్తున్న బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్

తాంసి, నవంబర్ 1: బోథ్ నియోజకవర్గంలోని గిరి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. మండల కేంద్రంలో తాంసి మండలంలోని ఏడు గుస్సాడీ బృందాలకు, భీంపూర్ మండలంలోని 35 గుస్సాడీ బృందాలకు చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ జడ్పీటీసీ కుమ్ర సుధాకర్, మాజీ ఎంపీపీ సురకుంటి మంజులాశ్రీధర్ రెడ్డి, మాజీ సర్పంచ్ స్వప్న రత్న ప్రకాశ్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ఇన్‌చార్జి రఘు, నాయకులు వినోద్ రెడ్డి, గడుగు గంగన్న, అన్నుపటేల్, తిరుమల్ గౌడ్, రజినీకాంత్ రెడ్డి, మహేందర్, అశోక్, భూమన్న, రెండు మండలాల పటేళ్లు, మహాజనులు పాల్గొన్నారు.

తలమడుగు, నవంబర్ 1: రాష్ట్రంలో దండారీ చెక్కులు ఇచ్చిన ఘనత కేసీఆర్‌దేనని బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ అన్నారు. చర్లపల్లి గ్రామంలో నిర్వహించిన దండారీ ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. మండలంలోని 31 దండారీలకు రూ.15 వేల చొప్పున చెక్కులు అందజేశారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, అధికార ప్రతినిధి మొట్టె కిరణ్‌కుమార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ వెంకటేశ్, నాయకులు కేదారేశ్వర్ రెడ్డి, అభిరాం రెడ్డి, సునీతారెడ్డి, సుదర్శన్ రెడ్డి, రత్నమాల, తిరుమల గౌడ్, సురేందర్, గజానంద్, రవి కాంత్, శ్రీనివాస్, చర్లపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆనందోత్సాహాలతో దీపావళి

బోథ్/భీంపూర్/నార్నూర్/భైంసా/ముథోల్/ఖానాపూర్/జైనథ్/ఇచ్చోడ/ఉట్నూర్/ఎదులాపురం/నిర్మల్‌అర్బన్, నవంబర్ 1: ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల వ్యాప్తంగా గురు, శుక్రవారాల్లో ఆనందోత్సాహాలతో దీపావళి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఇళ్లనూ, దుకాణాలను రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. నూతన వస్త్రాలు ధరించి కుటుంబ సమేతంగా లక్ష్మీపూజలు నిర్వహించారు. సాయంత్రం ఇంటి ముందర దీపాలను వెలిగించారు. చిన్నాపెద్ద తేడా లేకుండా పటాకులు కాల్చి సందడి చేశారు. బోథ్‌లోని వ్యాపార సముదాయాల్లో బోథ్ సీఐ రమేశ్, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ లక్ష్మీ దేవికి ప్రత్యేక పూజలు చేశారు. నార్నూర్ మండలం మాన్కాపూర్‌లోని గోవర్ధనగుట్టపై ఆదివాసీలు మూగజీవులకు సంప్రదాయ పూజలు చేసి వైవేద్యాన్ని తినిపించారు. భైంసాలోని మహాలక్ష్మీ ఆలయంలో ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్ తన నివాసంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీపాయిగూడలో మాజీ మంత్రి జోగు రామన్న దంపతులు పటాకులు కాల్చారు. ఆదిలాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో, సీఎస్ఆర్ ట్రావెల్స్‌లో నిర్వహించిన లక్ష్మీపూజకు హాజరైన మాజీ మంత్రి జోగు రామన్నను జిల్లా గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, బీసీ సంఘం సభ్యులు, జీఎస్ఆర్ ట్రావెల్స్ యజమాని ప్రమోద్ కుమార్ శాలువాతో సన్మానించారు. భైంసాలోని ఎస్ఎస్ జిన్నింగ్ ఫ్యాక్టరీలో ఎమ్మెల్యే రామరావు పటేల్, కమల జిన్నింగ్ ప్యాక్టరీలో మాజీ ఎమ్మెల్యే నారాయణ రావు పటే , గాంధీ గంజ్‌లో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి, మోహన్ రావు పటేల్ తన ప్యాక్టరీలో లక్ష్మి పూజ నిర్వహించారు.

జైనథ్: దీపాయిగూడలో దీపావళి సంబురాల్లో పాల్గొన్న మాజీ మంత్రి జోగు రామన్న దపంతులు

ఖానాపూర్: పటాకులు కాలుస్తున్న బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్‌నాయక్

భైంసా: పూజలో పాల్గొన్న ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి

ఉట్నూర్ రూరల్, నవంబర్ 1: ఏళ్ల తరబడి పాటిస్తున్న సంస్కృతీ సంప్రదాయాలను కాపాడుకోవాలి ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. మండలంలోని బీర్సాయిపేట్, మోతీరాం గూడ, దుర్గాపూర్, ఏందా, రాము గూడ, సాఏలేగూడ, గొట్టి, నర్సాపూర్(బీ), పెందూర్‌గూడ, చింతకర్ర, చెరువు గూడ, సుద్దాగూడ, మత్తడిగూడ గ్రామాల్లో జరిగిన దండారీ ఉత్సవాలకు ఆయన హాజరయ్యారు. గుస్సాడీలకు ప్రభుత్వం ద్వారా రూ.15వేల చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏపీవో వసంత్‌రావు, ఏపీవో పీవీటీజీ మనోహర్, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు

ఇంద్రవెల్లి, నవంబర్ 1: మండలంలోని గోండ్‌గూడలోని నిర్వహించిన దండారీ ఉత్సవాలకు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జూపటేల్ హాజరయ్యారు. ముందుగా ఏత్మాసుర్ పేన్ దేవతలకు పూజలు చేశారు. అనంతరం ప్రభుత్వం గుస్సాడీ దండారీ ఉత్సవాల కోసం మంజూరు చేసిన 15వేల రూపాయల చెక్కులను దండారీ నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

ఆర్పీలతో తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నిరసన

ఎదులాపురం, నవంబర్ 1 : ఆదిలాబాద్ మున్సిపల్ కార్యాలయం ఎదుట శుక్రవారం మెప్మా ఆర్పీలు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లో తీసుకెళ్లడంలో కీలకపాత్ర పోషిస్తున్న ఆర్పీలకు తగిన ప్రాధాన్యత లభించడం లేదని వాపోయారు. తమకు గుర్తింపు కార్డులు, యూనిఫామ్‌లు ఇవ్వాలని కోరారు. పెండింగ్‌లో ఉన్న వేతనాలు చెల్లించాలన్నారు. అనంతరం ఆర్పీలతో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు మాట్లాడి వారి సమస్యలపై సానుకూలంగా స్పందించడంతో ఆందోళన విరమించారు. సమస్యలు ప్రభుత్వానికి వెంటనే నివేదిక పంపించడం జరుగుతుందని తెలిపారు.

దండారీ ఉత్సవాల్లో మాజీ ఎంపీపీ

ఉట్నూర్ రూరల్, నవంబర్ 1: మండలలోని చింతగూడ, ఘన్‌పూర్ గ్రామాల్లో నిర్వహించిన దండారీ ఉత్సవాలకు శుక్రవారం మాజీ ఎంపీపీ పంద్ర జైవంత్‌రావ్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామస్తులు పాల్గొన్నారు.

దుష్ప్రచారం చేసిన వారిపై చర్యలు

ఎదులాపురం, నవంబర్ 1 : ఆదిలాబాద్‌లోని గాంధీ చౌక్ ప్రదేశంలో గురువారం రాత్రి గొడవ జరిగినట్లు కొన్ని వాట్సాప్ గ్రూపులలో గతంలో జరిగిన వీడియోలను ప్రస్తుతం జరిగనట్టు దుష్ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి హెచ్చరించారు. గతంలో జరిగిన సంఘటన వీడియోలను ప్రస్తుతం వాట్సాప్ గ్రూపులలో సర్కులేట్ చేస్తున్న వారిపై, పోస్టులు చేసిన వారిపై, గ్రూపు అడ్మిన్లపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

బీసీ కులగణనకు పూర్తి వివరాలు అందించండి

నిర్మల్ అర్బన్, నవంబర్ 1 : త్వరలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టే సమగ్ర కుల గణనకు ఇంటింటా సర్వేలో జిల్లా బీసీ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని పూర్తి వివరాలు అందించాలని బీసీ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు కృష్ణం రాజు, అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ తెలిపారు. సమగ్ర కుల గణన ద్వారా బీసీ ప్రజలకు 42 శాతం బీసీ రిజర్వేషన్లు పెరిగితే బీసీ కుటుంబాల ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉద్యోగ రంగాల్లో ముందుకు సాగే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

భైంసాటౌన్, నవంబర్ 1 : తానూర్ మండలం ఝరి(బీ) గ్రామానికి చెందిన ఉండేపుడు సునీతకు సీఎంఆర్ఎఫ్ కింద రూ.26వేలు మంజూరయ్యాయి. శుక్రవారం దేగాంలోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు దేవీదాస్, దిగంబర్ పాల్గొన్నారు.

ఏత్మాసార్ దేవుళ్లను దర్శించుకున్న ఎంపీ

బోథ్, నవంబర్ 1: అందుర్(వాగునపల్లె), జీడిపల్లె గ్రామాల్లో గుస్సాడీ ఏత్మాసార్ దేవుళ్లను శుక్రవారం ఆదిలాబాద్ ఎంపీ నగేశ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు రవీందర్, నాయకులు, మాజీ ఎంపీటీసీలు తులసీరాం, జుగాదిరావ్, విజయ్, కదం ప్రశాంత్, మాజీ సర్పంచ్ రమేశ్, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

ఐటీడీఏ అధికారిపై చర్యలు తీసుకోవాలి

బేల, నవంబర్ 1: దండారీ చెక్కుల పంపిణీ విషయంలో ప్రోటోకాల్ ప్రకారం సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క ఫ్లెక్సీ ఏర్పాటు చేయకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఐటీడీఏ అధికారులను అడుగగా ఎస్ఆర్‌పీ శంకర్ ప్రభుత్వ ఫ్లెక్సీలు అవసరం సమాధానం ఇవ్వడం తగదని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ఫైజుల్లా ఖాన్ అన్నారు. గురువారం బేలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం, మంత్రి ఫొటోలు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు సంజయ్, మాజీ జడ్పీటీసీ రాందాస్ నాక్లే, కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ రూపేశ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీ గ్రామాలతో ఏళ్ల అనుబంధం

బోథ్, నవంబర్ 1: మండలంలోని ఆదివాసీ గ్రామాలతో తనకు ఏళ్ల అనుబంధం ఉందని మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని జైతుగూడ, కేశవ్‌గూడ, మహదుగూడ గ్రామాల్లో నిర్వహించిన దండారీ ఉత్సవాల్లో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి, సురేందర్ యాదవ్, కిషన్, నాయకులు ప్రశాంత్, అభిలాష్, సుధీర్ రెడ్డి, తుల హరీశ్, సోమన్న, భీంరావ్, చిన్నయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేపల వేటకు వెళ్లి ఒకరి మృతి

భైంసాటౌన్, నవంబర్ 1 : దేగాం గ్రామానికి చెందిన చిన్నన్న(48) చేపల వేటకి వెళ్లి మృతి చెందినట్టు భైంసా రూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు. వివరాలకు వెళ్లితే.. మంగళవారం ఉదయం పోలానికి సంబంధించిన మందులు తీసుకువస్తానని చిన్నన్న ఇంట్లో వాళ్లకు చెప్పి భైంసాకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులకు చుట్టుపక్కల, తెలిసిన వారిని, గ్రామాల్లో అడగగా ఎక్కడ కనిపించలేదు. గురువారం గ్రామ శివారులోని బ్రిడ్జి కింద శవమై తేలాడు. చేపల వేటకు వెళ్లి నీటిలో పడి ఈతరాక మునిగి చనిపోయాడు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు భైంసారూరల్ ఎస్ఐ శ్రీనివాస్ తెలిపారు.

విద్యుత్ షాక్‌తో గేదె మృతి

ముథోల్, నవంబర్ 1: ఆష్టా గ్రామంలోని భూమన్న రైతుకు చెందిన గేదె విద్యుత్ షాక్‌తో మృతి చెందింది. ఆయన వివరాల ప్రకారం.. గేదె మేతకు వెళ్లి వస్తుండగా ట్రాన్స్‌ఫార్మర్ వద్ద వైరు తగిలి మృతి చెందింది. దీని విలువ రూ. 60 వేలు ఉంటుంది. ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.

వేర్వేరు చోట్ల చెరువులో పడి ముగ్గురు మృతి

నిర్మల్ అర్బన్, నవంబర్ 1 :నిర్మల్ పట్టణం బంగల్ పేట్ వినాయక్ సాగర్‌లోని చెరువులో పడి యువకుడు మృతి చెందిన ఘటన శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ జిల్లా నేరేడిగొండకు చెందిన గోగుల సీతారాం(25) భార్యతో కూలీ పని చేసుకుంటూ మహాలక్ష్మీవాడలో నివాసం ఉంటున్నాడు. వ్యక్తి గత కారణాలతో మూడు రోజుల నుంచి ఇంటికి రావడం లేదు. శుక్రవారం స్థానికులకు చెరువులో మృతదేహం కనిపించగా..మృతదేహాన్ని బయటకు తీసి కుటుంబీకులను సమాచారం అందించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

ఎర్రగుంట చెరువులో...

నర్సాపూర్(జీ), నవంబర్ 1 : చెరువులో పడి ఒకరు మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్ఐ హన్మాండ్లు తెలిపిన వివరాల ప్రకారం.. రాంపూర్ గ్రామానికి చెందిన శివన్నోల్ల భావేశ్ (35)కు ఆరు సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. సంతానం కాలేకపోవడంతో భార్య అతడిని విడిచి వెళ్లిపోయింది. ఇదిలా ఉండగా గతంలోనే అతని అమ్మనాన్న చనిపోయారు. కొంతకాలంగా మద్యానికి బానిసై దినసరి కూలీ పనులు చేస్తూ జీవిస్తున్నాడు. ప్రతి రోజూలాగే గురువారం సాయంత్రం మృతుడు కాలకృత్యాల గురించి గ్రామ శివారులోని ఎర్రగుంట చెరువులోకి వెళ్లగా ప్రమాదవశాత్తు పడి మృతి చెందాడు. శుక్రవారం ఉదయం గ్రామానికి చెందిన వ్యక్తులు కాలకృత్యాలు గురించి వెళ్లగా అట్టి చెరువులో భావేశ్ మృతదేహం నీటిలో కనిపించింది. కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం మద్యం మత్తులో పడి చనిపోయాడని అక్క అయిటి భోజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కమలం పువ్వుల కోసం చెరువులో దిగి...

సోన్, నవంబర్ 1: నిర్మల్‌లోని వైఎస్సార్ కాలనీకి చెందిన పవార్ నరేశ్ (29) కమలం పువ్వుల కోసం చెరువులోకి దిగి నీట మునిగి మృతి చెందినట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు. నరేశ్ దీపావళి పండుగ కోసమని సమీపంలోని చెరువులో ఉన్న కమలం పువ్వుల కోసం తీసుకొస్తానని వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి మృతి చెందాడు. శుక్రవారం గజ ఈతగాళ్లతో గాలింపు చేపట్టగా అతని మృతదేహం బయటకు తీయించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ లింబాద్రి తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో రైతు మృతి

లక్ష్మణచాంద (మామడ), నవంబర్ 1: విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన గురువారం మామడలో చోటు చేసుకుంది. ఎస్ఐ సందీప్ తెలిపిన వివరాల ప్రకారం.. మామడకు చెందిన రెడ్డి చిన్న భీమన్న(46) గురువారం మామడ శివారులోని తన పసుపు పంటకు నీరందించడానికి వెళ్లాడు. పసుపు పంటకు నీరందిస్తూ పొరపాటున అతని పంట పొలంలోని విద్యుత్ తీగ ఎడమ చేతికి తగలడంతో విద్యుత్‌షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వివాహిత అదృశ్యం

భైంసా, నవంబర్ 1 : కుభీర్ మండలం చాత గ్రామానికి చెందిన గిరి ప్రతీక్ష (24) అనే వివాహిత నాలుగేళ్ల కూతురితో కలిసి అదృశ్యమైనట్లు పట్టణ ఎస్ఐ ఎండీ గౌసుద్దీన్ తెలిపారు. ఆయన వివరాల ప్రకారం ప్రతీక్ష భర్త హరికృష్ణ పట్టణంలోని ఓ డ్రెస్సెస్‌లో పని చేస్తుండగా, గురువారం పట్టణంలోని తన భర్త వద్దకు వచ్చింది. అతని వద్ద కొంత మొత్తం తీసుకొని సామగ్రి కొనుగోలు చేసింది. అనంతరం గ్రామానికి వెళ్తున్నానని చెప్పి బస్టాండ్ వెళ్లింది. అదే గ్రామానికి చెందిన మరో మహిళ సైతం ఆమె వెంట ఉండగా, బాత్‌రూంకు వెళ్లి వస్తానని ప్రతీక్ష వెళ్లి ఎంతకు రాలేదు. దీంతో భర్త హరికృష్ణకు సమాచారమివ్వగా వారు ఆమె ఆచూకీ కోసం గాలించారు. ఫలితం లేకపోవడంతో శుక్రవారం పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

వేర్వేరు చోట్ల ముగ్గురి ఆత్మహత్య

సారంగాపూర్, నవంబర్ 1: సారంగాపూర్ మండలం ఆలూర్ గ్రామానికి చెందిన రెంజెర్ల లక్ష్మి (43) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. లక్ష్మి మానసిన ఆరోగ్యం సరిగా లేకపోవడం, భర్త సాయన్న కొంత కాలంగా పెరసిస్ వ్యాధితో బాధపడుతున్నాడు. దీంతో జీవితం మీద విరక్తిచెంది లక్ష్మి గత నెల 30న పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు గమనించి చికిత్స కోసం నిర్మల్ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీకాంత్ తెలిపారు.

కుంటాల, నవంబర్ 1 : మామడ మండలం శాంతినగర్‌తాండా గ్రామానికి చెందిన రాథోడ్ కవిత, శ్రీనివాస్ దంపతులకు ఒక కూతురు, కుమారుడు ఉన్నారు. కొంత కాలంగా తల్లిదండ్రులు గొడవ పడుతుండడంతో మనస్తాపం చెంది రాథోడ్ రామ్ చరణ్ (14) గురువారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ భాస్కరచారి తెలిపారు.

యువకుడి..

ఇంద్రవెల్లి, నవంబర్ 1: వాల్గొండా గ్రామానికి చెందిన ఉయిక జంగు, సుభద్ర దంపతుల కుమారుడు ఉయిక మహాదు(22) పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ దుబ్బక సునీల్ తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం..ఉయిక మహాదు గురువారం సాయంత్రం ఇంద్రవెల్లికి వచ్చాడు. రాత్రి మద్యం తాగి ఇంటికి వెళ్లడంతో పండుగ పూట మద్యం ఎందుకు తాగావు అంటూ తల్లిదండ్రులు మందలించారు. దీంతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో గొడవ పడ్డాడు. ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రమత్తులో ఉన్నప్పుడు శుక్రవారం తెల్లవారు జమునా పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబీకులు ఉయిక మహాదును 108లో ఆదిలాబాద్ రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. తండ్రి జంగు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

CHANGE OF NAME

I, KANDAKATLA SANTHOSH KUMAR, S/ O. KANDAKATLA RAMULU (Old Name) Residing at H.No. 14-126/6-2/A/1, Green City, Near Carmel High School, Mandal & Dist Mancherial, Pin: 504208, Telangana State,.here by declare that I have changed my name as KANDIKATLA SANTHOSH KUMAR (As Per Aadhar Card) S/o. KANDIKATLA RAMULU.

CHANGE OF NAME

I RUQIYA BEGUM (Old name) D/O SYED AIJAZ. IS here by declare that Change My Name As SYEDA RUQIA (NEW NAME) W/o ZAFAR ULLAH KHAN R/o H.No: 2-4-127,Kolipura Adilabad Town,Dist :Adilabad.T.G.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆదిలాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

చెక్కులు రాని గుస్సాడీ బృందాలు నిరాశ..

తాంసి, నవంబర్ 1: దండారీ ఉత్సవాల్లో ఉమ్మడి తాంసి మండలంలోని పాలోడి, గుబిడి, గుంజాలా గారమాల గుస్సాడీలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న రూ.15 వేలు చెక్కులు రాకపోవడంతో నిరాశకు గురయ్యారు. దీంతో బీఆర్ఎస్ మండల మాజీ కన్వీనర్ కృష్ణ రత్న ప్రకాశ్ సమస్యను ఎమ్మెల్యే జాదవ్ అనిల్ దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆ గ్రామాల గుస్సాడీ బృందాలకు చెక్కులను అందించాలని ఎమ్మెల్యే సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎమ్మెల్యే హామీ ఇచ్చారని మూడు గ్రామాల బృందాలకు చెక్కులు వస్తాయని వారు తెలిపారు.

గుస్సాడీ చెక్కు రూ.లక్షకు పెంచాలని డిమాండ్

తాంసి, నవంబర్ 1: దండారీ ఉత్సవాల్లో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న గుస్సాడీ చెక్కులను రూ.15 వేలు అందిస్తున్నారని వచ్చే ఏడాదిలోగా కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలకు అందిస్తున్నట్లు దండారీ ఉత్సవాలకు రూ.లక్ష పెంచి అందించాలని ఆదివాసీ సంఘం నాయకులు, మాజీ ఎంపీటీసీ గంధం వెంకటరమణ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, మహేందర్, రఘు, అశోక్, రజనీకాంత్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీయూటీఎఫ్ కార్యవర్గం

భీంపూర్, నవంబర్ 1 : భీంపూర్‌లో టీయూటీఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్, జలంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కార్యవర్గం ఎన్నికలు నిర్వహించారు. టీయూటీఎఫ్ మండల అధ్యక్షుడిగా శివారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడిగా రాజేశ్వర్, కోశాధికారిగా ప్రియతమ్, ప్రతినిధులుగా కుసుమ, రాజు కాంచన, విజయలక్ష్మి, మహేశ్వర్, సప్తగిరి ఎన్నికయ్యారు.

కలెక్టర్‌కు వినతి

భీంపూర్, నవంబర్ 1 : భీంపూర్ మండలం తాంసి(కే) మారుమూల గ్రామానికి రోడ్డు లేక బస్సు రాక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్తులు కలెక్టర్ రాజర్షిషాకు విన్నవించుకున్నారు. పంచాయతీలకు నిధులు లేక స్థానికంగా డ్రెయిన్ల వ్యవస్థ కూడా బాగాలేదని వారు వివరించారు. కలెక్టర్ ప్రత్యేక నిధులనుంచి కేటాయింపు చేయాలన్నారు. ప్రత్యేకాధికారి కిషన్, కార్యదర్శి జ్యోతిలను అడిగి కలెక్టర్ వివరాలు తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారానికి కలెక్టర్ స్పందించారు.

ద్విచక్రవాహనాల దొంగ అరెస్టు

ఎదులాపురం, నవంబర్ 1 : ఆదిలాబాద్‌లో ద్విచక్ర వాహనాలను దొంగతనాలకు పాల్పడుతున్న నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు టూ టౌన్ సీఐ సీహెచ్ కరుణాకార్‌రావు తెలిపారు. శుక్రవారం ఆదిలాబాద్‌లోని టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో టూ టౌన్ సీఐ కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఆదిలాబాద్‌లోని వివిధ ప్రాంతాల్లో దొంగతనానికి పాల్పడ్డ క్రాంతినగర్‌కు చెందిన నర్వేండే గంగాధర్(24)ను ఎస్ఐ విష్ణు ప్రకాశ్, సిబ్బంది శుక్రవారం ఉదయం పట్టణంలోని క్రాంతినగర్ సమీపంలో అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి మూడు ద్విచక్రవాహనాలు, సెల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దీ